# ఎదురుచూపు

రామాచంద్రమౌళి

దీపం వెలుగులో అతని కళ్ళు చింతనిప్పల్లా మండుతున్నాయి. అరవై సంవత్సరాల జీవితం విడిచివెళ్ళిన ముడతలు ముఖంపై చెరగని ఆనవాళ్ళై, అనుభూతులై, అనుభవాలై, జ్ఞాపకాలై... పాఠాలు చెప్పే పుస్తకాల పుటలై...

తెల్లని జుట్టు బంగారు కాంతిని పూసుకుని స్వర్ణ కిరణాల్లా... అతను ఋషిలా ఉన్నాడు...ఉగ్రుడై శపించబోయే ముందు ఎగిరెగిరిపడే మహదావేశాన్ని భరించలేక జ్వలిస్తున్న మహర్షిలా ఉన్నాడు...

ఐతే,

అతనొక దొంగ.

** ** **

అప్పటిదాకా తనున్న ఆ పాతగదికి ఎదుట నిద్రిస్తున్నట్టు చీకటిలో దాక్కుని ధ్వనిస్తున్న అరవై ఏళ్ళ క్రిందటి-పెద్ద పేరున్న ఆ బట్టల మిల్లును అప్పటినుండి తదేకంగా చూచీ చూచీ...నిట్టూర్చి...మళ్ళీ తన చేతిలోని కాగితాల కట్టను విప్పి-దీపం ముందు పరుచుకుని...


ఎందుకో అతని కళ్ళనిండా నీళ్ళు చిమ్ముకొచ్చేయి.

తన తండ్రి ఆ మిల్లును నిర్మిస్తున్న కాలంలో పునాది రాళ్ళను మోశాడు. తర్వాత దాంట్లో కూలీగా పని చేశాడు. గర్వంగా పనిచేసి, గర్వంగా బ్రతికి, ఓ కార్మికుడుగా గర్వంగా చనిపోయాడు. తర్వాత తను కూడా ఆ మిల్లులోనే చేరి...పని చేసి...వ్

చదవడం ప్రారంభించేడు.

జనవరి 28 1986.

రమణికి అజీర్ణ వ్యాధి అని డాక్టర్ జయంత్ డయాగ్నయిజ్ చేసి చెప్పాడు. 'అపోలో' హాస్పిటల్‌లో ఓసారి చూపించవా అని అడిగాను. చెకప్ చేయించండి. కాకుంటే రెండు మూడు రోజులు చేంజ్ కూడా ఉంటుంది మద్రాస్ వెళ్తే అన్నాడు. అందుకని ఈ రోజు ఎప్పుడో మూలపడిపోయిన కంపెనీ అవసరాన్నొక దాన్ని బయటికి తీయించి నాల్గు రోజులు మద్రాస్‌కు క్యాంప్




1986-దీపావళి కథల పోటీలో సాధారణ ప్రచురణకి ఎన్నికైన కథ



## డాక్టర్ చింతల రాజేశ్వరరావుకు పిహెచ్.డి. "గోల్డు మెడల్"

డాక్టర్ చింతల రాజేశ్వరరావుగారి పరిశోధన "ఆంధ్రప్రదేశ్‌లోని పెరిక కులం వారి సాంఘిక, సాంస్కృతిక జీవన సమీక్ష" అను పిహెచ్.డి. పొందిన సిద్ధాంత గ్రంధం 1987వ సంవత్సరానికి ఉత్తమ సిద్ధాంత గ్రంధంగా ఎంపికై నాగార్జున విశ్వ విద్యాలయం ప్రథమ తెలుగు శాఖాచార్యులు ఆచార్య తూమాటి దొణప్ప బంగారు పతకం పొందింది. శ్రీ రాజేశ్వరరావు ఉన్నత కాలేజీ విద్యల అనంతరం పోస్టు గ్రాడ్యుయేషన్ నాగార్జున విశ్వ విద్యాలయంలో ప్రథమ శ్రేణిలో ఉత్తీర్ణులై ఆ విశ్వ విద్యాలయంలోనే 1983 నుండి 1986 వరకు ఆచార్య దొణప్పగారి పర్యవేక్షణలో పరిశోధన గావించారు. ప్రస్తుతం విజయవాడ సప్తగిరి కళాశాలలో పని చేస్తున్నారు.

డాక్టర్ రాజేశ్వరరావు గుంటూరు జిల్లా, నంబూరు గ్రామంలో ఒక సామాన్య రైతు కుటుం బంలో 1956లో జన్మించారు. చిన్నతనం నుండి విద్యతో పాటు వెనుకబడిన తరగతుల వారి చరిత్రను, సాహిత్యాన్ని అధ్యయనం చేస్తూ, వారి సంక్షేమ కార్య క్రమాలలో చురుకుగా పాల్గొనేవారు.

## సమాచారమ్

### వేటపాలెంలో నూతన వత్సర వేడుకలు

ప్రకాశం జిల్లా వేటపాలెం సారస్వత నికేతన్ ప్రాంగ ణంలో శ్రీ మక్కపల్లి వెంకటేశ్వరరావు అధ్యక్షతన లలిత కళా సమితివారి నూతన సంవత్సర వేడుకలు వైభవంగా జరిగాయి. కళా సమితి కార్యదర్శి శ్రీ లొల్లా శ్రీరామమూర్తి స్వాగతం, తరువాత సమితి అధ్యక్షులు శ్రీ వి.జి.కృష్ణ అతిథుల్ని పరిచయం చేశారు. శ్రీ కొమ్మిరెడ్డి సత్యనారాయణమూర్తి సభను ప్రారంభిం చారు. సమితి చిరకాల సభ్యులు శ్రీ నాయుని సుబ్బా రావు తమ అమెరికా పర్యటన విశేషాలను వివరించారు. సాంస్కృతిక కార్యక్రమాల తరువాత శ్రీ పలగాని వెంకటేశ్వరరెడ్డి వందన సమర్పణ కావించారు.

వేయించుకున్నాను. గెస్ట్ హవుస్ బుక్ చేయించుకున్నాను. ఫ్లయిట్ టికెట్స్ కూడా బుక్ చేసి తెచ్చాడు స్టెనో.

గత నెల కాటన్ సప్లయ్ చేసే మెసర్స్ అగర్వాల్ చందానీ అండ్ కంపెనీతో-నాసిరకం కాటన్‌ను పంపినా ఫర్వాలేదు చూచీ చూడనట్టు ఉంటానని చేసుకున్న ఒప్పందం తాలూకు ఇరవై వేల రూపాయిల డ్రాఫ్ట్ రమణి పేర ఈ రోజు వచ్చింది. క్యాష్ చేయించి బంగారం కొన్నాను.

అటెండర్స్ ఉద్యోగాల అపాయింట్‌మెంట్ గురించి ఈ రోజు జరిగిన ఇంటర్వ్యూలో దొంగ ముండా కొడుకులైన యూనియన్ నాయకులు చెప్పిన నలుగురిని తీసుకోగా, మిగిలిన నాలుగు పోస్ట్‌లకు పన్నెండు వేలు రాజలింగం ద్వారా వచ్చాయి. ఆర్డర్స్ వెళ్ళిపోయేయి.

మేనేజ్‌మెంట్ అవినీతి నశించాలి-అని ఆందోళనకు దిగుతున్న కార్మిక వర్గంతో రేపు చర్చలు జరపాలి... ఎల్లుండి మద్రాస్‌కు పోవాలిగదా.

టెన్షన్‌తో మెదడు వేడెక్కుతోంది. అందుకే ఈ విస్కీ అవసరమవుతోంది. లేకుంటే ఎందుకీ తాగుడు...పిచ్చి డాక్టర్ మానెయ్యమంటాడు మందును.

కృష్ణమోహన్
జనరల్ మేనేజర్.

ఫిబ్రవరి 3, 1986

ఎలా జరిగిందో పొరపాటు... లెడ్జర్‌లో ఒక్కో ట్యూబ్‌లైటు మూడు వందల రూపాయిలు పడింది. బిల్లు చూస్తే అదీ అంతే వుంది. నూట్రూపాయల సెట్‌ను మూడు వందల తొంభైకి కొన్నట్టుబిల్లు పెట్టి, యిన్ని వందల రూపాయిలను నేను స్వాహా చేయడం... ఎంత శాతం అవినీతో, ఎంత దారుణమైన మోసమో, ద్రోహమో ఆలోచిస్తే నాపై నాకే అసహ్యమేస్తోంది. కాని ఏం చేయను నేను. నా ప్రియురాలు మాధవి కోరికలను తీరుస్తూ-ఆమెతో కొనసాగాలంటే ఈ రెండు కాపురాలపై స్వారీ చేయాలంటే తప్పదు ఇవన్నీ.

బేరింగ్స్ సప్లయి చేసే కంపెనీ రిప్రజంటేటివ్ ఈ రోజు వచ్చి పది శాతం కమీషన్ క్రింద పదహారున్నర వేలిచ్చి వెళ్ళాడు. కాని క్వాలిటీ మరీ నాసిగా ఉన్నట్టుంది. మెషిన్స్ 400 rpm వద్దే బేరింగ్స్ కాలిపోతున్నాయి. నా బలహీనతను ఆసరాగా తీసుకుని నా అసిస్టెంట్, చివరకు గుమాస్తాలు కూడా పర్సెంటేజ్ పద్ధతిపై వ్యవహారాలు నడిపిస్తున్నట్టు తెలుస్తోంది. దీనివల్ల కంపెనీకి కొంటున్న ప్రతి వస్తువూ నాసిరకందైపోయి సర్వం జగన్నాథమై పోతున్నది.

వచ్చే వారం కేంద్ర ప్రభుత్వ ఆదేశంపై మిల్లు ఆవరణలో ఏర్పాటు చేయవలసిన "క్వాలిటీ కంట్రోల్ వీక్" కోసం ఏర్పాట్లలో మూడు వేలు దండికొట్టి కోటేశం దాంట్లోనైనా కనీసం క్వాలిటీ లేకుండా చేశాడు.

కార్మికులకు యూనిఫాం సప్లయ్ చేసే కుంజిరామన్ ఏర్పాటు చేసిన భారీ స్థాయి పార్టీ మత్తు రెండ్రోజుల దాకా వదిలేట్టు లేదు. పీడిచ్చిన ఎనిమిది వేల చెక్‌ను. బ్యాంక్‌కు పంపించాలి రేపు.

అబ్బా...నిద్రొస్తోంది...ప్రక్కన మాధవి...ఏదీ...

నర్సింగ్ జోషి
పర్చేజ్ ఆఫీసర్.

ఫిబ్రవరి 6, 1986

అబ్బా-సమస్యలతో తల బద్దలై పోతోంది సార్ మీకీ బ్లడ్ ప్రెషర్ తగ్గాలంటే మీరీ ఉద్యోగం నుండి వెంటనే విరమించుకోవాలి. లేకుంటే మీకీ టెన్షన్ తప్పదు. నాకీ ఎడతెగని చికిత్స తప్పదు- అంటాడు డాక్టర్ నరేంద్ర.

నేనేం చేయను. ఇరవై ఎనిమిది ఏండ్లుగా పని చేస్తున్న ఈ మిల్లు నా ముందే పతనమై, నిర్వీర్యమై, వ్యాధిగ్రస్తమై, "సిక్ మిల్"గా ప్రకటించబడి నాశన మౌతూంటే నా గుండెల నెవరో పీకేస్తున్నట్టు, నన్నె వరో అవహేళన చేస్తున్నట్టూ అనిపిస్తోంది. ఈ బాధను భరించలేకపోతున్నాను. ఈ రోజు ఓ పనిదొంగ కార్మికుడు తన పనిని తప్పించుకునేందుకు టర్బయిన్ ఫాల్ట్‌ను స్పష్టించి ఎందరి పని గంటలను నాశనం చేసి, ఎంత ప్రొడక్షన్‌ను తగ్గించాడో, కంపెనీకి ఎంత నష్టాన్ని కలుగచేశాడో తలుచుకుంటే దుఃఖ మొస్తోంది.

వెనుక పని చేసిన ప్రతి కార్మికుడు ఈ పని నాది, ఈ మిల్లు నాది, ఈ దేశం నాది అన్న పవిత్ర భావనతో పని చేసేవాడు. బాధ్యతతో ఒక్క నిమిషం కూడా వృధా కాకుండా పనిలో నిమగ్నమయ్యేవాడు. అప్పుడు ఉద్యోగ స్థాయి భేదం లేకుండా అందరూ ఒకే కుటుంబ సభ్యుల్లా, ఆత్మీయతతో, అనుబంధంతో-ప్చ్...ఆ తరం, ఆ రోజులు వేరు.

ఇప్పుడు ఎవడూ చెప్తే వినడు. ప్రతిదానికి పైకెగ బడి ఎదురు తిరగడమే. క్రమశిక్షణ లేదు. చేసే పని నాది అన్న బాధ్యత లేదు. ఈ మిల్లు తనకు జీవితాన్ని స్తోంది. ఇది ఆరోగ్యంగా ఉండడం-ఉంచడం అవసరం అన్న కనీస కృతజ్ఞతా భావం లేదు. హద్దు మీరిన స్వేచ్ఛ విశృంఖలత్వంగా మారి, యువ కార్మిక వర్గాన్ని అదుపు తప్పిస్తోంది. యూనియన్లు కొండంత ఆశలతో హక్కుల కోసం పోరాడుతాయి కాని, జపాన్‌లోలా కార్మికులకు బాధ్యతల గురించి చెప్పరు.

ప్రొడక్షన్ బాగా పడిపోయింది. రోజుకు లక్ష రూపా యిల నష్టం వస్తోంది కంపెనీకి. టెక్స్‌టైల్ కార్పొ రేషన్ ఎంత కాలమని ఈ నష్టాన్ని భరిస్తుంది. అనా నష్టాన్ని పూడ్చే ఈ డబ్బెవరిది-ప్రజలదే కదా. అది గ్రహించరేం. తమ వ్రేళ్ళతో తమ కళ్ళనే పొడుచుకుం టున్నారు జనం.

పైన జి.ఎం., పర్చేజ్ డిపార్ట్‌మెంట్, పర్సనల్ మేనేజర్-అందరూ ఎవరి రాబడి వారు, ఎవడి సుఖం వాడు చూసుకుంటున్నాడు. తలకాయే చెడిపోతే కాళ్ళెలా సరిగా నడుస్తాయి.

ఒక్కోసారి ఈ కుళ్ళిన కంపు నుండి తప్పుకుని రిటైరైపోతే బాగుండుననిపిస్తోంది. కాని...అయ్యో దీన్ని

చూస్తూ చూస్తూ నాశనం కానివ్వాలా అన్న బాధ హృదయాన్ని కలచి వేస్తోంది.

మనసంతా శూన్యంగా వుంది.

వేంకటేశ్వరరావు,
ప్రొడక్షన్ మేనేజర్.

**ఫిబ్రవరి 6, 1986**

ఈ ముండాకొడుకులను ఎవరు అపాయింట్ చేసి పంపుతారో, ఎంత లంచమిచ్చి వచ్చి ఈ ఉద్యోగాల్లో ఇరుక్కుపోతారోగాని, అబ్బా భరించలేకుండా వుంది ఈ బాధ.

ఆ ఇద్దరు... ఒకడు మహారాష్ట్ర నుండి బి.టెక్ చేసొచ్చాడు. వీడు ఎక్కడో కాపీ కొట్టి ఓ డిప్లొమో తీసుకొచ్చాడు. వానికి గేజ్ అంటే తెలియదు. వీనికి స్పానర్ అంటే తెలియదు. వీడు అసిస్టెంట్ ఇంజనీర్. వాడు సూపర్‌వైజర్. రెండు వేలు పెట్టి ఐ.టి.ఐ. సర్టిఫికేట్‌ను కొనుక్కొని వచ్చినవాళ్ళు ఫిట్టర్స్, మెషినిస్ట్స్, వెల్డర్స్... వర్క్‌మెన్- ఇలా ఇంజనీర్, సూపర్‌వైజర్, వర్కర్ అందరూ ఫేక్ డిగ్రీలతో, సర్టిఫికేట్లతో ఎలాగోలా ఉద్యోగాల్లో చొరబడ్తే అసలు ఇక్కడ ఎవడు పని చేయాలి. ఒక వస్తువు ఎలా తయారు కావాలి... ఐనా ఆ వస్తువు ఎలా వుంటుంది. భగవాన్! ఈ స్థితి ఇంకా ఇలావే కొనసాగితే ఈ దేశం నిండా పని రాని ఇంజనీర్లు, డాక్టర్లు, వర్కర్స్, పాఠాలు తెలియని టీచర్లు తయారై ఓ రకమైన నపుంసక జాతి ఉద్భవించి... ప్చ్... ఆలోచిస్తే భవిష్యత్తు భయంకరంగా, వికృతంగా కనిపిస్తోంది.


ఈ వ్యవస్థకు షాక్ ట్రీట్‌మెంట్ కావాలి. కొరడాతో భయపెట్టి నడిపించే క్రమశిక్షణాయుతమైన ప్రభుత్వం కావాలి. మంచి మాటలతో ఈ సమాజం బాగుపడేట్టు లేదు.

జగదీశ్వర్,
చీఫ్ ఇంజనీర్

**ఫిబ్రవరి 8, 1986**

మౌనంగా, మర్యాదగా, విధేయతగా మూడేళ్ళు పనిచేస్తే ఈ కంపెనీలో నేనేం సాధించాను. ఒట్టి మామూలు కార్మికుడిగానే మిగిలిపోయాను. ఎప్పుడైతే పని దొంగతనం నేర్చి, ఎదుటి మనిషిని భయపెట్టి మొరటుగా, సభ్యతారహితంగా అరవడం, ఎదిరించడం నేర్చుకున్నానో అప్పుడే కదా నేను ట్రేడ్ యూనియన్ నాయకునిగా మారింది. లేకుంటే నాకీ అందమైన ఇల్లు, టెలిఫోన్... ఇవన్నీ ఎక్కడివి. నిజానికి ట్రేడ్ యూనియన్ యొక్క నిర్వచనం నా కీనాటికీ తెలియదు. అవసరం లేదు కూడా. కంపెనీ రోజుకో లక్ష నష్టం చొప్పున నడుస్తోంది. ఐనా నడవాలి... ఎందుకంటే మాకు జీతాలు కావాలి. మేనేజ్‌మెంట్‌కు జీతాలు ప్లస్ లంచాలు కావాలి. ప్రభుత్వానికి ఓట్లు కావాలి.

ట్రేడ్ యూనియన్ విజిట్‌పై జపాన్ వెళ్ళి నిన్ననే వచ్చాను. పని దేశం కోసం, జీతం దేశం కోసం, జీవితం దేశం కోసం... అసలు పుట్టుకే దేశం కోసం... అన్న అక్కడి సాంప్రదాయం, కమిట్‌మెంట్.. అబ్బో ఈ దేశంలో రాదు.




కష్టపడకుండా, పనిచేయకుండా, రిస్క్ తీసుకోకుండా జీవితం నిండి సుఖాలను నింపుకోవాలనుకునే ప్రజలు ఓట్లకోసం ఎటువంటి నీచమైన పాలసీలనైనా చేసే ప్రభుత్వాలు వున్నంతకాలం... ఇదింతే. విస్కీ తాగే టైమైంది. ఓ.కే.

విశ్వనాథం,
సెక్రటరీ- లేబర్ యూనియన్.

**ఫిబ్రవరి 10, 1986.**

పక్షులేం చేస్తాయంటే- ఒకటి రివ్వున ఎగిరిపోవడం ప్రారంభించగానే... ఒక్కొక్కటి దాని వెనుక లేచిపోతాయి. చివరికి మొత్తం గుంపుకు గుంపే మాయమైపోతుంది. మనుష్య జాతి కూడా అంతే... మేనేజర్‌ను చూచి అసిస్టెంట్ మేనేజర్, వాన్ని చూచి పర్చేజ్ ఆఫీసర్, వాన్ని చూచి పర్సనల్ ఆఫీసర్, వాన్ని చూచి ఫోర్మన్, తర్వాత సెక్షన్ ఇన్‌చార్జ్... ఆ తర్వాత వర్కర్స్... ఇలా అందరూ అవినీతిపరులై, పని దొంగలై ఈ ఉత్తేజవంతమైన సామాజిక వ్యవస్థను భ్రష్టు పట్టిస్తున్నారు. ప్రతి స్థాయిలో ఉదాసీనత, నిర్లక్ష్యం, పోతే పోనీ మన కెందుకులే అన్న అమానుష వైఖరి ప్రబలిపోయి-

ఈ ఫ్యాక్టరీలో... నేను సిన్సియర్‌గా నా పనిని నేను, నా డ్యూటీని నేను చేసుకుంటూంటే పని దొంగలైన నా సోదర కార్మికులు నా చుట్టూ చేరి గేలిచేసే దుస్థితి ఏర్పడిందంటే రేపు ఈ దేశం ఎంతటి భయంకరమైన రోగంతో వ్యాధిగ్రస్తం కాబోతోందోనని దుఃఖమొస్తోంది...

కాని...ఓ కార్మికునిగా నేనేం చేయగలను భగవాన్.

మల్లయ్య
కార్మికుడు- వీవింగ్ సెక్షన్

* * * *

దొంగతనంగా తను సంపాదించిన వివిధ స్థాయిల్లోని వ్యక్తుల డైరీల్లోని పేజీల కటింగ్స్‌ని- మళ్ళీ ఓసారి చదివి... ఆశగా వాటిని పిన్ చేసి,

ఇదీ ఈ దేశం పరిస్థితి... ఘోర ప్రమాదం నుండి ఈ దేశాన్ని రక్షించండ్సార్... మీ కాల్మొక్తా.

నరసింహం
ఇం. నెం. ............

అవి రాసి వున్న తన లేఖలను జతచేసి, కవర్లను మూసి స్టాంపులంటించి,
ప్రధానమంత్రికి,
ముఖ్యమంత్రికి,
కార్మికమంత్రికి.... పరిశ్రమల మంత్రికి....
మంత్రికి- అడ్రస్‌లు రాసి పోస్ట్ చేసి-

* * * *

చీకట్లో నిలబడి ఎదురుచూస్తున్నాడు.

ఎదురుచూస్తూనే వున్నాడు.

రోజూ ఓ లక్ష రూపాయిల నష్టంతో ఫ్యాక్టరీ నడుస్తూనే వుంది.

"ఏం ఎదురు చూపులో... ఎవరికోసం ఎదురు చూపులో... పిచ్చి చూపులు... పిచ్చోడు...." అంటున్నారెవరో అతన్ని చూచి.

అతని కళ్ళ నిండా కన్నీళ్ళున్నాయి.

